

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 28, ఆగస్ట్ 2024 పేజీలు: 04

# దళిత జర్నలిస్టుల చైతన్య సభను జయప్రదం చేద్దాం

## పోస్టర్ ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు జాను

కంటోన్మెంట్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 27: దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంమ్ చేతుల మీదుగా చైతన్య సభ పోస్టలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దళిత జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని, అలాగే అక్రిడేషన్ కమిటీలో దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్, బండారు రాజు, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మీసాల ఎల్లేష్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, హైదరాబాద్ జిల్లా నాయకులు మూర్తి, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.






# అధ్వాన్నంగా అమీన్‌పూర్-చందాపూర్ రోడ్డు

## ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు..



నేటి ఫోకస్ న్యూస్ ప్రతనిధి (సి.జగన్) అమీన్ పూర్-ఆగస్ట్ 27:

అమీన్ పూర్ నుండి చందా నగర్ వెళ్ళే రోడ్డులో గుంతలు ఏర్పడటంతో వాహనదారులకు చాలా ఇబందికి గురైతున్నారు. వర్షం కురిసినప్పుడు ద్విచక్ర వానంపై వెళ్లేవారికి ఈ రోడ్డు చాలా సమస్య గా తయారైంది. గుంతలలో వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ గుంతలు ఉన్నాయో తేలిక చాలామంది కింద పడిపోతున్నారు అని అటు నుండి వెళ్ళే వారు తమ గోడు చెబుతున్నారు. అధికారులు కనీసం గుంతలనైన బాగు చెప్పించాలని వాహనదారులు తమ గోడు చెబుతున్నారు.



# బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం



## 32 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా

### అనునిత్యం ప్రజా సమస్యల, పరిష్కారానికి కృషి చేస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:**

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ సాయి సుమ ఎంక్లేవ్ లో 32 లక్షల నిధులతో చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ %ూా+వీ %సతీష్,%+వీ% రోహిత్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ అధ్యక్షుని రేసులో టేకులపల్లి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**



బిఆర్ఎస్ పార్టీ నాచారం 6వ, డివిజన్ అధ్యక్షుడిగా, అవకాశం కల్పించాలని.. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుడు, టేకులపల్లి రాంచందర్ ....బిర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి తెలంగాణ ఉద్యమం సమయంలో కెసిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు అనేక కార్యక్రమాలలో పాల్గొని పార్టీకి విధేయుడుగా పనిచేశానని తెలంగాణ ఉద్యమకారుడు టేకులపల్లి రాంచందర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి సమయములో కెసిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మిలియన్ మార్చ్, సాగరహారం, రైలు రోకో, వంటావార్పు, వంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొని గాయపడడం కూడా జరిగిందని ఆయన గుర్తుకు చేశారు. నాచారం ఆరవ డివిజన్ అధ్యక్షుడిగా తనకు అవకాశం ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఈ సందర్భంగా ఆయన కోరారు. గతంలో నాచారం డివిజన్ నుండి అనేకసార్లు, బీసీ లు, మరియు ఓసీ లు అధ్యక్షులు గా పనిచేశారని, ఆయన గుర్తు చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నాకు ఈసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో, తెలంగాణ ఉద్యమకారులు, దేవులపల్లి యాదగిరి, మంగోలి శివ, నాచారం డివిజన్ నాయకులు, గొల్లూరి ప్రభాకర్, పొన్నాల మూర్తి, నడిగోటి బాలరాజ్, బొట్టు మల్లి, సాయన్న, ఎండి యూసఫ్, మల్లేష్, పాల్గొన్నారు



బోయిన్‌పల్లి పోలీసులను అభినందించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 27:**

బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నట్లు, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం నాడు ఐ.సి.సి.సి. బిల్డింగ్ లో మీడియా సమావేశంలో కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... బోయిన్ పల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్న 8.5 కిలోల మాదక ద్రవ్యాల విలువ, 8.5 కోట్ల విలువ ఉంటుందని చెప్పారు. యాంఫెటమైన్ డ్రగ్స్ తో పాటు ఒక కారు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సుచిత్ర నుండి ప్యారడైస్ వైపు వెళ్తున్న అనుమానాస్పదంగా ఉన్న జైలో వాహనాన్ని వెంబడించి వాహనాన్ని పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు. నిందితులు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన నాగరాజు, క్యాబ్ డ్రైవర్ వినోద్ కుమార్ లను అరెస్టు చేశారు. దుండిగల్ కు చెందిన శ్రీశైలం పరారీ ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ డిసిపి రష్మీ పెరుమాల్, డిసిపి వైవీఎస్ సుధీంద్ర, టాస్క్ ఫోర్స్ కమిషనర్ శ్రీనివాస్, జి.ఎస్. డేనియల్, బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ బి. లక్ష్మీనారాయణ రెడ్డి, ఎస్సై శివశంకర్, బోయిన్ పల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ గృహజ్యోతి పథకం అమలు చేస్తాం : ఎమ్మెల్యే శ్రీ గణేష్

### విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీచేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 27:**



కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హులందరికీ గృహ జ్యోతి పథకం అమలు చేస్తామని, ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మంగళవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ముఖ్యంగా గృహజ్యోతి పథకం అమలు కావడం లేదని ప్రజల నుండి వస్తున్న పిర్యాదులతో స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిషటాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకం కంటోన్మెంట్ నియోజకవర్గంలో మరో సారి దరఖాస్తులు తీసుకుని అర్హులకు పథకం అమలయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో 8 వార్డులతో పాటు మోండా డివిజన్ లలో ఒక్కొక రోజు ఒక్కక వార్డులో దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు డిఈలు, ఏఈలు రవి కుమార్, సూచింద్రన్, రామచారి, విజయ్ కుమార్, నరేష్ రెడ్డి, సాయి జగదీష్, భరత్, అర్చిత, వంశిదర్ రెడ్డి, రాకేష్, శ్రీధర్, రామానుజ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గెలుపుతో మొక్కులు చెల్లించికున్న కమలాకర్

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) ఆగస్టు :27**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ననియోజకవర్గం లోని కాల్వేర్ గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు సోదరుడు కమలాకర్ ఖేడ్ ఎమ్మెల్యే గ సంజీవ్ రెడ్డి డ్డి గెలవాలని మెదక్ చర్చి వరకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నారు. ఖేడ్ ఎమ్మెల్యే గ డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గెలుపొందడంతో తన మొక్కు తీర్చుకోవడానికి రెండు రోజులుగా నడుచుకుంటూ వెళ్లి చర్చిలో పాస్టర్ల చేత ప్రార్థన చేయించి తన మొక్కును చెల్లించుకున్నారు. తాను మొక్కిన కోరిక నెరవేరడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చర్చిలో స్వీట్లు పంచారు.

## పద్మశాలి కులస్తులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

### పద్మశాలి సంఘము రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సి.జగన్ ) అమీన్ పూర్. ఆగస్ట్ :27**



సంగారెడ్డి జిల్లా బీరంగూడ నూతనంగా తెలంగాణ పద్మశాలి సంఘము అధ్యక్షులు గా ఎన్నికైన రాజకుమార్ గారికి పెద్ద ఎత్తున బీరంగూడ పద్మశాలి భవన్ లో సన్మానం జరిగింది. పద్మశాలి సంఘము పట్టణం మండలం అధ్యర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో రాజకుమార్ మాట్లాడుతూ పద్మశాలి సంగం రాష్ట్ర అధ్యక్షులు గా అత్యధికముగా మెజారిటీ తో గెలిపించినందుకు ప్రత్యేజ ధన్యవాదములు తెలుపుతూ పద్మశాలి కులస్తులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెండేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారుసభ కు అధ్యక్షత వహించిన గౌరవ అధ్యక్షులు అడెల్లి రవీందర్ కొకలా శ్రీనివాస్ మకాం మల్లేష్ మాట్లాటతు పద్మశాలి భవనం కస్టపడి నిర్మంచుకున్నామని భవనం అభివృద్ధి కి సహకారం అందించాలని పద్మశాలి సమాజానికి అన్ని రాజకీయ పార్టీలు గుర్తించే విదంగా కార్యక్రమం సాగాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘము గౌరవ అధ్యక్షులు కొకలా శ్రీనివాస్ అడెల్లి రవీందర్ మకాం. మల్లేష్ సంఘము అధ్యక్షులు వనం యాదగిరి గొప్పదుర్గయ్య లింగం మహేందర్ ఎల్లప్ప అరిగే జ్ఞానేశ్వర్ చెన్న మోహన్ నర్సయ్య వెంకట్ నారాయణ ఆనంద్ మొదలగు వారు పాల్గొన్నారు

# కొరివి కృష్ణస్వామి విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలి

**ముదిరాజులంతా ఐక్యంగా ఉంటేనే మన హక్కులు సాధించుకుంటాం: ఈటెల**

**హైదరాబాదు తొలి మేయర్ గా కృష్ణ స్వామి ఎంతో సేవలు చేశారు: ఎమ్మెల్యే శ్రీ గణేష్**



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 27:

హైదరాబాద్ తొలి మేయర్ గా కృష్ణ స్వామి ముదిరాజ్ ఎంతో కృషి చేశారని, ఆ మహనీయుని ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. ఆదివారం నాడు కృష్ణ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో, కృష్ణస్వామి ముదిరాజ్ జన్మదిన వేడుకలను జూబ్లీ బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పలువురు ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తదితరులు విచ్చేసి కృష్ణ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... కృష్ణ స్వామి మేయర్ గా పనిచేసి హైదరాబాదు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఆయన అప్పుడు ముందుచూపు ఆలోచనతో చేపట్టిన ప్రణాళిక వలన డ్రైనేజీ, వాటర్, రోడ్లు, తదితర అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. కృష్ణస్వామిని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమితి చైర్మన్ పిట్ల నాగేష్ ముదిరాజు, చొప్పరి శంకర్ ముదిరాజ్, రోటెం భూపతి, కార్పొరేటర్ హేమ, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవి, మద్దెల యాదగిరి, నీరుడు అశోక్, గడిల యాదగిరి, సత్యం, భాస్కర్, సొక్కం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర / జిల్లా / మండల వీడియో ఫోటోగ్రాఫర్ సభ్యతం, ఐడి కార్డ్ తప్పనిసరి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) ఆగస్టు :27

సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి %�డ% సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు బాలాజీ సతీష్, జిల్లాలోని ప్రజలకు మా తోటి ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లకు తెలియజేయునది ఏమనగా దయచేసి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ మండల/ జిల్లా /రాష్ట్ర స్థాయిలో ఫోటోగ్రఫీ సభ్యత్వం తీసుకొని,ఐడి కార్డు పొంది ఉండాలి.ఎందుకంటే ప్రస్తుత పరిస్థితులలో మేము ఫోటోగ్రాఫర్లమని కస్టమర్ వద్దకు వెళ్లి, వారి నుండి పెండ్లిలు, రకరకాల ప్రోగ్రాములు ఒప్పుకొని, సరియైన ఫోటోలు తీయక, డెలివరీ చేయక చాలా సమస్యలు సృష్టిస్తున్నారు. కస్టమర్స్ నుండి



ఫోటోగ్రాఫర్లపై మండల/జిల్లా కు చాలా సమస్యలు దృష్టికి వస్తున్నాయి. తీరా ఆరా తీస్తే ఆ ఫోటోగ్రాఫర్ ఏ సంఘంలో కూడా సభ్యత్వం తీసుకోకుండా ఉండి కస్టమర్స్ కి ఫోటోలు, వీడియోలు తక్కువ ధరలు తీసి సరి అయిన సమయంలో డెలివరీ చేయటం లేదు. కావున జిల్లాలోని కస్టమర్స్ కు, మీ యొక్క ప్రోగ్రామ్స్... గుర్తింపు కలిగియున్న ఫోటోగ్రాఫర్లకు ఇచ్చినట్లయితే. మీకు ప్రోగ్రామ్స్ ఇన్ టైం లో డెలివరీ అవుతాయి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు స్థానిక యూనియన్లు ఫిర్యా దు చేసిన అక్కడే పరిష్కరిస్తారు. అట్లు కాక మీరు ఎవరికి పడితే వారికి తక్కువలో వస్తుందని ప్రోగ్రాం ఇస్తే వారు చాలా సమస్యలు తీసుకువస్తున్నారు.. కావున జిల్లా పక్షాన కస్టమర్ నాతోటి ఫోటోగ్రాఫర్లకు తెలియజేయునది ఏమనగా విధిగా ఫోటోగ్రాఫర్లు తమ సభ్యత్వాన్ని స్థానిక సంఘాలలో సభ్యత్వం తీసుకొని, కస్టమర్లకు మీ సేవలు అందించాలని కోరుచున్నాము.

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ఆహ్వానం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( సదాశివపేట్) ఆగస్టు:27

సదాశివపేట్ పట్టణంలో స్వస్తిశ్రీ క్రోధి నామా సంవత్సరం శ్రావణమాసం బహుళ దశమి 28-08-2024 న అమ్మలగన్న మాయమ్మ శ్రీ బోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరుగును. సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట పట్టణం వెంకటాపూర్ గ్రామ మార్కండేయ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకై సంగారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను ముఖ్య అతిథిగా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జి నగేష్ గౌడ్,హరి రాము, నరేష్, మధుకర్ గౌడ్, శంకర్ బాబ్జి నవీన్ తదితరులు పాల్గొన్నారు.





# చివరికి న్యాయమే గెలిచింది

**కడిగిన ముత్యం లాగా బయటకు వస్తది అన్న కెసిఆర్ మాటను నిజం చేస్తూ.**

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిలు మంజూరు పై మిర్యాలగూడ నియోజకవర్గ బి.ఆర్.యస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకొని మిఠాయి తినిపించుకున్నారు**



నేటి ఫోకస్ న్యూస్ (మిర్యాలగూడ ప్రతినిధి శ్రవణ్ కుమార్) ఆగష్టు 27



మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములోఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిలు మంజూరు పై మిర్యాలగూడ పట్టణము సాగర్ రోడ్డు గాంధీ బొమ్మ దగ్గర బి.ఆర్.యస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చివరికి న్యాయమే గెలిచింది. కడిగిన ముత్యం లాగా బయటకు వస్తది అన్న కెసిఆర్ మాటను నిజం చేస్తూ. రాజకీయ కుట్రలలో భాగంగా తెలంగాణ సాధన ఉద్యమ నాయకురాలును అక్రమ అరెస్ట్ చేసి 166 రోజుల అకారణంగా రాజకీయ ప్రేరేపిత చర్యల్లో భాగంగా జైల్లో ఉంచి మహిళా అని చూడకుండా ఇబ్బందికి గురి చేశారు. తాను నమ్మిన న్యాయ పోరాటంలో ఆఖరికి న్యాయం ధర్మమే గెలిచింది. బతుకమ్మ ద్వారా తెలంగాణ సంస్కృతి సంప్రదాయలు ప్రపంచ వ్యాప్తంగా తెలియ చేసారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని ఎమ్మెల్సీ కవిత అక్క కి భారతదేశ అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం జరిగింది. ఇది శుభ సూచకం, సంతోషం, హర్షణీయం అంటూ మిర్యాలగూడ నియోజకవర్గ బి.ఆర్.యస్ పార్టీ శ్రేణులు కొనియాడారు. కార్యక్రమములో బి.ఆర్.యస్ పార్టీ రాష్ట్ర నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎం.డి. ఇలియాస్ ఖాన్, మిర్యాలగూడ పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధికార ప్రతినధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జాగృతి నాయకులు గుండెబోయిన చందు యాదవ్, నాయకులు అయిల వెంకన్న, తిరుమలగిరి వజ్రం, రమావత్ చంటి, బీమ్ల నాయక్, అసిమ్, యువనాయకులు యర్రమళ్ళ దినేష్, రమావత్ వినోద్ నాయక్, మాజీ ఎంపీటీస్ వీర నాయక్, మాజీ సర్పంచ్ లు రాం సింగ్ నాయక్, మాలావత్ రవీందర్ నాయక్, సైదా నాయక్, గంగుల బిక్షం, మైనారిటీ నాయకులు షేక్ ఫయాజ్, ప్రకాష్ నగర్ శ్రీను, ఆంజనేయులు, మోహన్ రావు, రేపాల అనంత రెడ్డి, రాజా కుమార్ మరియు %దీ=చా% పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..